నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి




మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


మంగళవారం 9 ఏప్రిల్ 2024 పేజీలు 8


## 8రోజు ఈఎస్ఐ హాస్పిటల్కు తాళం

- ప్రభుత్వం తక్షణమే స్పందించి పేద ప్రజలను ఆదుకోవాలి
- హైదరాబాద్ ఆర్ సి పురం హాస్పిటల్ కు పంపిస్తున్నారు




వివరాలు 4లో


## పంచాయతీ సెక్రటరీ సస్పెన్షన్ : జిల్లా కలెక్టర్




వివరాలు 5లో


## బిఆర్ఎస్ సమావేశం

- పాల్గొన్న బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి
- భారీ మెజార్టీయే లక్ష్యంగా పని చేయండి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్...



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : ప్రజాసేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చా.. ఒక్క అవకాశం ఇవ్వండి.. గెలిస్తే 100 కోట్లతో పివిఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రజాసేవ చేసి తరిస్తానని ... మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి అన్నారు. సోమవారం సదాశివపేట మండల కేంద్రంలోని దుర్గఫంక్షన్ హాల్లో నిర్వహించిన బీఆర్ఎస్ మండల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదేండ్లలో పోని కరెంట్, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఎందుకుపోతున్నది.. కేసీఆరే కావాలి, కరెంట్ రావాలి" అని అన్నారు. కలెక్టర్గా ఖ్యాతి ఇచ్చిన ఈ గడ్డే తనకు రాజకీయ జీవితం కూడా ఇవ్వాలని కోరారు. ఈ జిల్లాకు కలెక్టర్గా, జాయింట్ కలెక్టర్గా పనిచేశానన్నారు. పార్లమెంట్లో ఒక మాజీ కలెక్టర్గా, మెదక్ ఎంపీగా అడుగుపెట్టే అవకాశం లభించడం తన అదృష్టమన్నారు. కలెక్టర్గా పనిచేసే సమయంలో తన దగ్గరికి వచ్చే వాళ్లను తన తోబుట్టువులుగా చూశానని, ఎంతో బాధ్యతాయుతంగా పనిచేశానన్నారు. తనకు డబ్బు మీద యావలేదని.. పేదలకు సేవ చేయడం మీదనే దృష్టి ఉందని వెంకట్రామిరెడ్డి అన్నారు. తాను చేసే సేవ నా తర్వాత కూడా 50 ఏండ్లు పేరు నిలిచి ఉండాలన్నదే తన ధ్యేయం అన్నారు. తన ఉమ్మడి కుటుంబ సభ్యుల సహకారంతో రూ.100 కోట్లతో ట్రస్ట్ ఏర్పాటు చేసి అండగా ఉంటానన్నారు. యువతకు కోచింగ్ కేంద్రాలు, వృత్తి శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి జాబ్ మేళా వేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. సదాశివపేట పట్టణ, మండలంలో తనకు భారీ మెజార్టీ వస్తుందని, ఎంపీగా తాను గెలవడం ఖాయమన్నారు. పెద్ద ఎత్తున తరలి వచ్చిన గులాబీ శ్రేణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సదాశివపేట బీఆర్ఎస్ ఇలాఖా అని, సంగారెడ్డి నియోజకవర్గంలో సదాశివపేట మండలంలో ఎప్పుడూ భారీ మెజార్టీ అందిస్తున్నదన్నారు. ఈ సన్నాహక సమావేశానికి ముఖ్య అతితులుగా వెంకట్రాంరెడ్డితో పాటు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, పట్నం మాణిక్యం రాజేశ్వరరావు దేశ్పాండే , కసాల బుచ్చిరెడ్డి ,ఆత్మకూర్ నగేష్ హాజరయ్యారు. పార్టీ బలోపేతానికి నాయకులకు, శ్రేణులకు వారు తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ...బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. ఎన్నికల్లో కార్యకర్తలందరూ రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో మీరు చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు. అదే తరహాలో వచ్చే ఎంపీ ఎన్నికల్లో కూడా మరింత ఉత్సాహంతో పని చేసి మెదక్ ఎంపీగా వెంకట్రామిరెడ్డిని ఆదరించి, భారీ మెజార్టీతో గెలిపిస్తే సేవకుడిగా పని చేస్తారని చెప్పారు. మెదక్ ఎంపీ అభ్యర్థిని గెలిపించుకొని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్కు కానుకగా ఇవ్వాలన్నారు. వచ్చే ఎన్నికల్లో మెదక్ లోక్ సభ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి భారీ మెజార్టీయే లక్ష్యంగా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సిద్దిపేట అభివృద్ధిని... అడ్డుకుంటున్న కాంగ్రెస్ బిజేపి

▶▶ కలెక్టర్ గా ఖ్యాతి ఇచ్చారు.... ఎంపీ గా గెలిపించాలి....

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామరెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రోజున జిల్లా కేంద్రంలోని కొండ మల్లయ్య గార్డెన్స్ లో జరిగిన సిద్దిపేట నియోజకవర్గ స్థాయి యువత సమావేశంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలను ఎండగట్టాలని పిలుపు నిచ్చారు.ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఏనాడైనా రేవంత్ రెడ్డి జై తెలంగాణ అన్నాడా..? అంటూ మండి పడ్డారు.ఇంతవరకు ఒక్క పరీక్ష నిర్వహించలేదు ,బి ఆర్ ఎస్ హయాంలో ఉద్యోగాలు వొస్తే కాంగ్రెస్ పార్టీ ఉద్యోగాలు ఇస్తున్నట్టు చెప్పుకుంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ వొద్దు అంటూ గన్ను ఎక్కుపెట్టిన వ్యక్తి రేవంత్ అలాంటి వ్యక్తి ముఖ్యమంత్రి కావడం బాధాకరమని అన్నారు. సిద్దిపేట వెటర్నరీ కళాశాలను కొడంగల్ కు ఎత్తు కెళ్లారనీ, 150 కోట్ల నిధులు రద్దు చేశారని సిద్దిపేట అభివృద్ధి ని అడ్డుకున్న కాంగ్రెస్, బీజేపీ లకు బుద్ధి చెప్పాలని అన్నారు. సిద్దిపేట అభివృద్ధి శ్వాస గా పనిచేస్తానని, నేటి యువతే భవిష్యత్ వారసులని,

కాబోయే ప్రజాప్రతినిధులు, అధికారులుగా రాణించాలని కోరారు. సోషల్ మీడియాలో కొత్త పుంతలు తొక్కేలా పనిచేయండి, స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే..పరిష్కరించుకుందామని తెలిపారు. అవార్డుల ఖిల్లా సిద్దిపేట నెంబర్ 1 అంటూ ప్రశంసించారు. కేసీఆర్ లేకుంటే తెలంగాణ వొచ్చేనా, చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చారని చెప్పారు. ఎంతో మంది త్యాగాల ఫలం తెలంగాణ రాష్ట్ర సాకారమని, రేవంత్ అమర వీరులకు నివాళి అర్పించారా..? అని అన్నారు. యువత పూర్తిస్థాయిలో మద్దతు ఇవ్వాలని, సిద్దిపేట లో ఖ్యాతి గాంచిన వెంకట్రామరెడ్డి కి పార్లమెంటు కు ఎంపీ గా ఎన్నికయ్యేలా చూడాలన్నారు. వెంకట్రామరెడ్డి కలెక్టర్ గా ఉన్నప్పుడు రాత్రి పగలు పనిచేశారని అన్నారు. బద్ది పడగలో అనాథ పిల్లలకు అండగా నిలిచి తలా లక్ష అందించారనీ చెప్పారు.

6 గ్యారంటీ లు ఏమాయే, 100 రోజులు గడిచినా, రుణమాఫీ, రైతు భరోసా, మహాలక్ష్మిపించిన్, స్కూటీ పథకం రానోళ్లు, 4 వేల పించిన్ అందుకోనోళ్లు..వరి బోనస్ రానోళ్లు ఎక్కడికక్కడ నిలదీయాలని తెలిపారు. ఫిబ్రవరి పించిన్ ఎగ్గొట్టినారు, దేవుడు అందరి వాడు...సిద్దిపేట లో ఎన్నోదేవాలయాలు నిర్మించాము, సిద్దిపేట జిల్లా, సిద్దిపేట కు రైలు, సిద్దిపేట కు గోదావరి జలాలు వొచ్చాయి అంటే కేసీఆర్ తో జరిగింది బీజేపీ ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు అంటూ మోసం.. డీజిల్, పెట్రోల్ , గ్యాస్ ధరలు పెంచి ఆగం చేశాడు ,నిరుద్యోగం పెంచాడు.. ఎడ్ల బండి, నిరుద్యోగ భృతి లాంటి మాయ మాటలు రఘునందన్ ను దుబ్బాకలో చిత్తుగా ఓడించారనీ అన్నారు.

జిల్లాలు రద్దు చేస్తానంటున్న రేవంత్ కు ఓట్లు రద్దు చేయాలని అన్నారు. సైనికుల్లా ముందుకు సాగాలని అభ్యర్థి వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూ అన్నారు. నాగెలుపులో యువత కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ఒక కలెక్టర్ ఎంపీ అవుతున్నాడు అంటే మనకు గర్వకారణం కలెక్టర్ గా ఖ్యాతి ఇచ్చారు..ఎంపీ గా గెలిపించాలని కోరారు. కేసీఆర్, హరీశ్ రావు సహకారంతో సిద్దిపేట జిల్లాను దేశంలోనే ఆదర్శం గా తీర్చిదిద్దామని అన్నారు. ముఖ్యమంత్రుల వద్ద పనిచేసిన ఘనత తనకే దక్కిందన్నారు. ఎక్కడైతే కలెక్టర్ గా ఖ్యాతి గాంచిన చోట నే ప్రజా సేవలో ఎంపీ అభ్యర్థి గా అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. యువత తలుచు కుంటే ఏదైనా సాదిస్తారని అన్నారు. కలెక్టర్ గా పనిచేశా..మీబాగు కోసం కృషి చేస్తా యువతకు దశ, దిశా నవుతాయువతరానికి చుక్కాని అవుతానని తెలిపారు. నిరుపేదల చదువు కష్టాలు కళ్లారా చూశా... మీలాంటి యువకుల కోసమే 100 కోట్లతో పీవీఆర్ ట్రస్టు ఏర్పాటు చేస్తున్నా, మీ అందరికి సుశిక్షులైన అధ్యాపకులతో ఉచిత కోచింగ్ ఇప్పిస్తానని అన్నారు.

వృత్తి నైపుణ్య శిక్షణ అందిస్తా.. 6 మాసాల కొకసారి జాబ్ మేళా ఏర్పాటు చేసి. ఉద్యోగ, ఉపాధి, శిక్షణ అందిస్తానని బరోసా కల్పించారు. 7 నియోజకవర్గములలో తలా2 కోట్లు వెచ్చించి 7 ఫంక్షన్ హాళ్లు నిర్మిస్తానని, బీఆర్ఎస్ తో పాటు నిరుపేదలకు కేవలం రూపాయికి అందిస్తానని, ఎన్నికల్లో నిలబడే అభ్యర్థుల గుణ గణాలను చూడాలన్నారు.

# ఆరోగ్య సమాజం అనే మాస పత్రిక ఎంతో శాస్త్రీయంగా రూపుదిద్దారు

## జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఆరోగ్య సమాజం అనే మాస పత్రిక ను సంపాదకుడు అన్వర్ ఎంతో శాస్త్రీయంగా రూవుదిద్దాడని హైదరాబాద్ జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటి పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్ లో ఆరోగ్య సమాజం అనే మాసపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ హెల్త్ ఎడ్యుకేషన్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు అధ్యక్షతన నిర్వహించబడిన సమావేశంలో డాక్టర్ జే. వెంకటి ఆవిష్కరించి మాట్లాడుతూ.. ఈ పత్రికను వైద్య ఆరోగ్య శాఖలోని వివరాలను కూర్చడం అభినందనీయ మని అన్నారు. సమకాలిన పరిస్థితులలో వచ్చే వ్యాధులు వాటికి సంబంధించిన వివరాలను ఈ పత్రికలో పొందుపరచడం ఒక గొప్ప విషయమని అభివర్ణించారు. అలాగే వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న సిబ్బంది చేస్తున్న అవురూపమైన సంఘటనలను పొందుపరచడం అన్వర్ తీసుకున్న విషయం గొప్పదని కొనియాడారు. ఆరోగ్య వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను కూడా మాస పత్రికలో ప్రచురించి వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులకు చేయూతనివ్వల ని తెలిపారు. తెలంగాణ హెల్త్ ఎడ్యుకేషన్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొప్పు ప్రసాద్ మాట్లాడుతూ,ఈ మాసపత్రికను రాష్ట్రంలోని వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సిబ్బంది అందరు ఆదరించాలని క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బంది ఈ యొక్క పత్రికలోని వివరాలను సామాన్య ప్రజానీ కానికి చేరవేయాల ని పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సంపాదకుడు అన్వర్, ఎడిటర్ కర్ణాకర్, హైదరాబాద్ జిల్లా డిఐఓ డాక్టర్ శ్రీ కళ, ఎస్పిహెచ్వోలు, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, మాస్ మీడియా అధికారులు నాగరాజు, మంజుల, స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సరంలో బడుగులు రాజకీయంగా ఎదగాలి

## • ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలి • ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃశ్రీ క్రోధి నామ తెలుగు నూతన సంవత్సరంలో బడుగులు రాజకీయంగా ఎదగాలని, ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని, నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు ప్రసాదించాలని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం ఆకాంక్షించారు. సోమవారం ఆయన సూర్యతో మాట్లాడుతూ ప్రజలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. షడ్రుచుల సమ్మేళనం సంబరాల సూర్యోదయం, పంచాంగ శ్రవణం, వసంత కోయిల గానంతో పాటు వచ్చేదే తెలుగు వారి పండుగ ఉగాది అని ఆయన అన్నారు. ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితం కొత్త ఆశలు, ఆశయాలు, ఆలోచనలతో నవ వసంతం ఆనందమయం కావాలి జగన్నాదం ఆశాభావం వ్యక్తం చేస్తు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## మానవుడికి స్వేచ్ఛ లభించినప్పుడే అతనికి ఆరోగ్య హక్కు సాకారమవుతుంది : డా. జె. వెంకటి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః మానవుడికి స్వేచ్ఛ లభించినప్పుడే అతనికి ఆరోగ్య హక్కు సాకారమవుతుందని హైదరాబాద్ జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి డా.జె. వెంకటి అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో హైదరాబాద్ జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డా.జె. వెంకటి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆరోగ్యం అనే పదానికి వ్యాధి,అంగ వైకల్యం లేకపోవడమే కాకుండా సంపూర్ణ శారీరక,మానసిక,సామాజీక స్వస్థతను కలిగి ఉండే స్థితిగా నిర్వచించిందని ఆయన చెప్పారు. ఈ సంవత్సరపు నినాదం “ నా ఆరోగ్యం- నా హక్కు”ను గురించి చర్చించే ముందు ప్రపంచ ఆరోగ్య సంస్థ తీసుకున్న ఈ అద్భుత నిర్ణయం గురించి తెలుసుకోవల్సిన అవసరం అందరికి ఉందన్నారు. 1978లో అల్మా-ఆటా-2000 సంవత్సరం నాటికి అందరికి ఆరోగ్యం అనే ఈ డిక్లరేషన్ ప్రజారోగ్య తీరుతెన్నులను మార్చిందని,వ్యాధి చికిత్సనుంచి నివారణకు,నివారణనుంచి సంపూర్ణ స్వస్థతవైపు ప్రపంచ ఆరోగ్య రంగాన్ని చూసేలా చేసిందన్నారు. ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ భావనలను విశదీకరించిందని,ప్రతి మానవునికి మంచి ఆరోగ్యంను పొందే హక్కు ఉందని,మనిషికి కావల్సిన కనీస ఆరోగ్య అవసరాలు అయిన స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన నీరు,పోషకాలతో కూడిన ఆహారాన్ని, ఈయుద్ధాలు ,విధ్వంసం,శిలాజ ఇందన వినియోగం,అవసరాన్ని మించిన ఏరువుల వినియోగం ప్రజల ఆరోగ్యాన్ని హరిస్తుందన్నారు. ఆరోగ్య హక్కుకు భంగం కలిగించే ప్రత్యక్ష,పరోక్ష కార కాలనుంచి మానవుడికి స్వేచ్ఛ లభించినప్పుడే అతడికి ఆరోగ్య హక్కు సాకారమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఐ.ఓ. డా. శ్రీకళ ఏస్పిహెచ్.ఓ.లలు,మాస్ మీడియా అధికారి రాములు,డిప్యూటీ డెమో వేంకటేశ్వర్లు, వైద్యాధికారులు,ఎ.ఎన్.ఎం.లు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనల్ల పోచమ్మ ఆలయం వద్ద అన్నదానం చేసిన భజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్‌రావు



అబిడ్స్ జోన్,మేజర్న్యూస్ః అమావాస్యను పురస్కరించుకుని సోమవారం కోఠిలోని శ్రీనల్ల పోచమ్మ ఆలయంవద్ద తెలంగాణ రాష్ట్ర బజరంగ్ సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మణ్‌రావు భక్తులకు అన్నంను వడ్డించారు. అంతకుముందు విఠల్ ఆలయ కమిటీ అధ్యక్షులు రవి ప్రత్యేకంగా ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావును సత్కరించారు. ఈ కార్యక్రమంలో సేనా ప్రతినిధులు సూర్య శుక్లా,సునీల్ అగర్వాల్,ఎం. మనోజ్,రాజారామ్, రాజశేఖర్,ఆశీష్,వినయ్ తదితరులు పాల్గొన్నారు

## కలెక్టరేట్ వాచ్‌మెన్ సత్యనారాయణ మృతికి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః అనారోగ్యంతో మరణించిన హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ వాచ్‌మెన్ డి. సత్యనారాయణ ఆదివారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడంపట్ల జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా వాచ్‌మెన్ డి. సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టరు పి. కదిరవన్,జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారి,కలెక్టరేట్ ఏ.ఓ.సదానందం,సూపరింటెండెంట్ రాములుతోపాటు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



'రాబిన్‌హుడ్' ఇక లేదుః గాంధీ నగర్‌లోని రిటైర్డ్ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు చామర్తి వాణీశ్వరశాస్త్రి గత 14యేళ్లుగా పెంచుకుంటున్న 'రాబిన్‌హుడ్' పెంపుడు కుక్క గాంధీనగర్‌లోని ప్రతిగల్లీలోని బస్తీవాసులకు సుపరిచితం. పులిలా ఉంటూ అందరి ప్రేమను చూరగొన్న ఈ డాగీ ఈ శనివారం మరణించడంతో బస్తీవాసులు, డాగీని పెంచుకుంటున్న చామర్తి వాణీశ్వరశాస్త్రి కుటుంబసభ్యులు తీవ్ర దిగ్ర్భాంతికి గురయ్యారు. –ముషీరాబాద్ మేజర్‌న్యూస్ :



బంజారాహిల్స్,మేజర్‌న్యూస్ : ఖైరతాబాద్ నియోజకవర్గ ముఖ్య నాయకులతో సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ ఎన్నికల సమన్వయ సమావేశం టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీమతి పి విజయ రెడ్డి (కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఖైరతాబాద్ నియోజకవర్గం) గారి ఆధ్వర్యంలో ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది అందరూ సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని శ్రీమతి పి విజయ రెడ్డి గారు తెలియజేశారు ,ఈ కార్యక్రమంలో డివిజన్ల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయ కురాలతో పాటు అన్ని విభాగాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కావాలంటే హస్తం పార్టీకే రెండు ఓట్లు

### - ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని వార్డ్-06 తాడ్ బాండ్ తవైవుర లో పర్యటించారు,ఈ సందర్భంగా కాలనీవాసులు తాగునీటి సమస్య, రోడ్ల సమస్య, డ్రైనేజ్ సమస్యల గురించి పరిష్కరించాలని శ్రీ గణేష్ నీ కోరారు, అనంతరం శ్రీ గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు రెండు ఓట్లు వేసి తనను మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గారిని గెలిపిస్తే మీ బస్తి సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బద్దం బలవంత్ రెడ్డి( ఏ బ్లాక్ ప్రెసిడెంట్), మహిళా నాయకులు స్వరూప (బి బ్లాక్ ప్రెసిడెంట్), చంద్రావతి, ధనలక్ష్మి,స్పందన,యూసుఫ్ భాను, ఫర్హాన, జ్యోతి, శాంతి, కాజా,ఆబిద్, కార్యకర్తలు మరియు బస్తివాసులు పాల్గొన్నారు

## మీ సేవా నిర్వాహకుల సమావేశంలో పాల్గొన్న మండల తహసీల్దార్ సిరిప్రగడ జ్యోతి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఆసిఫ్‌నగర్ మండల పరిధిలోగల మీ సేవా కేంద్రాల నిర్వాహకులతో మండల తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి ఆధ్వర్యంలో మండల కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ జ్యోతి మాట్లాడుతూ మీ సేవా నిర్వాహకులు దరఖాస్తుదారులనుంచి అధికంగా డబ్బులు చేయరాదని ఆమె హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల డిప్యూటీ తహసిల్దార్లు గంగాప్రసాద్,సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసిన మాజీ ఎమ్మెల్యే






కల్హేర్ సూర్య మేజర్ న్యూస్ : జహీరాబాద్ పార్లమెంట్ నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మరియు శంకరంపేట మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం ఏర్పాటు చేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి జహీరాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ఈ సందర్భంగా గాలి అనిల్ కుమార్ గారు మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గం శంకరంపేట్ ఆ కల్హేర్ మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసిన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి మాసన్ పల్లి ఎక్స్ రోడ్ లోని వెంకటాద్రి గార్డెన్స్ లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జహీరాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ గాలి అనిల్ కుమార్ గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా అనిల్ కుమార్ గారు మాట్లాడుతూ ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని బాండ్ పేపర్ రాసిచ్చి మరీ మోసం చేశారు ఎన్నికల హామీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదు డిసెంబర్ 9న 2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ మాట నిలబెట్టుకోలేదు బ్యాంకులు రైతులకు నోటీసులు పంపుతున్నాయి. రైతులు కష్టాలపాలయ్యారు కోతలరాయుడు రేవంత్ వడ్లకు 500 బోనస్ ఇచ్చి 2500కు కొంటానన్నాడు యాసంగి వడ్లకన్నా ఇవ్వాలి కదా వ్యవసాయం మీద దృష్టి పెట్టమంటే రాజకీయ వలసలపై దృష్టి పెట్టిండు వందరోజుల్లో అమలు చేస్తామన్న హామీలను అమలు చేయని కాంగ్రెస్‌కు ఎన్నికల్లో చురుకు పెట్టాలి రైతుబంధు కింద పెంచుతామని చెప్పిన 15వేలూ రాలేదు కౌలు రైతులను, వ్యవసాయ కూలీలను కూడా మోసం చేశారు కేసీఆర్‌కు రైతు అంటే మొదలు, రేవంత్‌కు రైతులంటే చివర కానీ ఇప్పుడు కరెంటు పోతోంది. నాలుగు నెలల కాలంలో రైతులను రాచి రంపాన పెట్టిండ్రు కేసీఆర్ మాట మీద నిలిచి పింఛన్ మొత్తాన్ని 2వేలకు పెంచిండు కాంగ్రెస్ ఆ పింఛన్ కూడా ఎగ్గొట్టింది పోచారం శ్రీనివాస్ రెడ్డి మాజీ సభ పతి బన్స్ వాడ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో 14 స్థానాల్లో ఎమ్మెల్యే లు తక్కువ మెజారిటీతో ఓడిపోవడం జరిగిందన్నారు.దానికి చిన్న చిన్న పొరపాట్ల వల్ల జరిగింది కావున అట్టి పొరపాట్లు పునరావృతం కాకుండా చూడాలన్నారు కాంగ్రెస్ డిపాజిట్ గల్లంతు కావాలి ప్రశ్నించే గొంతును గెలిపించాలి. పార్లమెంటు ఎన్నికల్లో లోకల్ బాడీ ఎన్నికల్లో కారునే గెలిపించాలి రేవంత్ ఆడవాళ్లకు నెలకు 2500 ఇస్తామని మోసం చేసిండు. అక్కచెల్లెళ్లు కారు మీద ఓటు గుద్దితే రేవంత్ రెడ్డి గూబ గుయ్యిమనాలి కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తామని చెప్పి ఆ హామీనీ ఎగ్గొట్టిండు. వచ్చే లక్ష కూడా రావడం లేదు మహారెడ్డీ భూపాల్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త బూత్ స్థాయిలో తిరిగి కాంగ్రెస్ బిజేపి పార్టీలు ప్రజలకు వేతిరేకంగ చేస్తున్న పనులను ఎండగట్టి మరోసారి మన కారు గుర్తుకు ఓటు వేయించి మన తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ గారికి కనుక ఇద్దమ్మన్నరు నిరుద్యోగులకు 4 వేలు ఇస్తామని చెప్పిండు రేవంత్. కానీ అసలు ఆ హామీనే ఇవ్వలేదని డిప్యూటీ సీఎం నిండు అసెంబ్లీ సాక్షిగా పచ్చి అబద్ధం చెప్పిండు ఇంత మోసం చేసిన కాంగ్రెస్ ఓటు వేస్తే గొర్రె కసాయివాడిని నమ్మినట్టే పదేళ్ల బీజేపీ పాలనలో పేదరికం నిరుద్యోగం పెరిగింది పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు భారీగా పెరిగాయి కార్యకర్తలు ధైర్యంగా ఉండాలి మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటాం వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి, ఇప్పుడు ఎన్నికల కోడ్ అడ్డం పెట్టుకుంటున్నారు వంద రోజుల తర్వాతే కోడ్ వచ్చింది 2 లక్షల రుణమాఫీ ?వడ్లకు మక్కలకు 500 బోనస్ ?4 వేల ఫించన్ ?రైతుబంధు 15 వేలు మహిళలకు 2500, కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం ?4 వేల నిరుద్యోగ భృతి ?ఆడపిల్లలకు ఉచిత స్కూటీ అందినవాళ్లే కాంగ్రెస్‌కు ఓటేయండి, అందనివాళ్లు బీఆర్ఎస్‌కు ఓటేయండి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటోంది ఎన్నికల హామీలను కాంగ్రెస్ మెడలు వంచి అమలు చేయిస్తాం తెలంగాణ అభివృద్ధి కోసం కష్టపడిన బిఆర్ఎస్ పార్టీని గెలిపించండి బీఆర్ఎస్‌కు ద్రోహం చేసిన బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగాడు బిబి పాటిల్ అతణ్ని కచ్చితంగా ఓడగొట్టి మూడో స్థానంలో నిలబెట్టాలి డబ్బులకు పదవులకు ఆశపడేవాళ్లు మాత్రమే పార్టీలు మారుతున్నారు ఉద్యమకారులను కాంగ్రెస్ కొనలేదు బీజేపీ పాలనలో గ్యాస్ పెట్రోల్ ధరలు పెరిగాయి ఆ పార్టీ ప్రజలకు చేసిందేమీ లేదు కార్యకర్తలు భయపడాల్సిన పనిలేదు అవసరమైతే మా ప్రాణాలను అడ్డుపెట్టి కాపాడుకుంటాం ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు జెడ్పీటీసీలు మండల గ్రామ పార్టీ అధ్యక్షులు? రెండు మండలల నుంచి భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తూప్రాన్ బస్టాండ్ మజీద్‌లో ఇఫ్తార్ విందు

## రాష్ట్ర మాజీ ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాపరెడ్డి షేక్ బురన్



తూప్రాన్ :మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోపట్టణంలోని గారి బౌలి పెద్ద మసీదులో సోమవారం సాయంత్రం ఎఫ్ డి సి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించబడింది. ఇఫ్తార్ విందుకు పట్టణంలోని ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు ప్రతాపరెడ్డికి తలపైన నెహ్రూమా టోపీ పెట్టి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రతాపరెడ్డి. మాట్లాడుతూ రంజాన్ పర్వదినం మతసామరస్యానికి గొప్ప ప్రతీక అని ముస్లింలు ఒక పవిత్రంగా భావించే రంజాన్ దీక్షలను నియమ నిష్టలతో నిర్వహిస్తారని పేర్కొన్నారు. ముస్లిం లు మాటకు కట్టుబడే మనస్తత్వం కలిగిన వారిని ఆయన తెలిపారు ఇస్తారు విందు కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ కమిటీ బీఆ ర్ఎస్ పార్టీ అధ్యక్షుడు షేక్ బురాన్, మండల పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అహ్మద్, ముస్లిం మైనారిటీ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ మన్సూర్, ఉపాధ్యక్షుడు పరీఫ్ సయ్యద్ రబ్బాని అలం ఖాన్, జుబేద్ భాషా, మాజీ ఎంపీపీ గుమ్మడి శ్రీనివాస్, ఒకటో వార్డు పార్టీ అధ్యక్షుడు షేక్ సత్తార్, రహీం, షబ్బీర్ అలీ తదితరులు పాల్గొన్నారు



# ఆత్మీయతకు ప్రతీక ఇఫ్తార్

## కాజిపల్లిలో ఇఫ్తార్ విందులొ పాల్గొన్న జిన్నారం మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:సోదర భావంతో కూడిన ఆత్మీయతకు ఇఫ్తార్ విందు ప్రతీక అని జిన్నారం మాజీ జెడ్పిటిసి, బి ఆర్ ఎస్ నాయకులు కొలన్ బాల్ రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం కాజిపల్లి గ్రామానికి చెందిన మాజీ కో-ఆప్షన్ సభ్యుడు వహబ్ ఆధ్వర్యంలో జామియా మసీద్'లో ఏర్పాటుచేసిన విందుకు కాంగ్రెస్ ఎంపీపీ రవీందర్ గౌడ్ తొ కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కొలన్ బాల్ రెడ్డి మాట్లాడుతూ... మైనార్టీ సంక్షేమానికి బి ఆర్ ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్తో ఉపవాస దీక్షలు విరమించారు.ఈ సందర్భంగా మైనార్టీ ప్రతినిధులు నాయకులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిన్నారం ఎం.పీ.పీ రవీందర్ గౌడ్, గ్రామస్తులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు బృందాలతో పెద్ద ఎత్తున వాహన తనిఖీలు

తనిఖీల్లో పాల్గొన్న సీఐ గంగాధర్
ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్సు తప్పనిసరిగా ఉండాలి



జిన్నారం మేజర్ న్యూస్: రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో పోలీసులు వాహనలు,ఆటోలు తనిఖీలను ముమ్మరం చేశారు. సిఐ గంగాధర్ నేతృత్వంలో రెండు బృందాలను ఏర్పాటు చేసి పారిశ్రామిక వాడలో, కొత్త బస్టాండ్ రోడ్లో పెద్ద ఎత్తున తనిఖీలు చేపట్టారు. గత రెండు మూడు రోజుల నుంచి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. ఈ తనిఖీల్లో పలు ఆటోల డ్రైవర్ల లైసెన్సులు ఇన్సూరెన్సులు గడువు ముగిసిన కూడా నడుపుతున్నట్లు గుర్తించి అవగాహన కల్పించారు. వాహన పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. కాగా ఆటో యూనియన్ కార్మికులకు స్థానిక బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి గతంలో ఇన్సూరెన్స్ చేయించినట్లు సిఐ గంగాధర్ కి వివరించారు. కాగా ఇన్సూరెన్స్ తో కుటుంబాలకు భద్రత ఉంటుందని సిఐ గంగాధర్ ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. రాత్రి పగలు అంటూ తేడా లేకుండా పోలీసులు ఔటర్ సర్వీస్ రోడ్డు వద్ద హనుమాన్ టెంపుల్ వద్ద రెండు బృందాలుగా ఏర్పడి వాహన తనిఖీలు నిర్వహించారు. సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేస్తామని సీఐ వాహనదారులను హెచ్చరించారు. తనిఖీలకు వాహనదారులు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సైలు దశరథ్, ఏఎస్ఐలు పోలీసు సిబ్బంది వాహనదారులు పాల్గొన్నారు.

# నత్త నడకన మన ఊరు–మనబడి పనులు



మద్దూర్/మేజర్ న్యూస్ : మండలంలోని రేబర్తి గ్రామంలో గత సంవత్సరం 2023 ఫిబ్రవరిలో ప్రారంభించిన మన ఊరు మనబడి ప్రణాళిక పనులు నత్త నడక నా సాగుతున్నాయి. గ్రామంలోనీ పాఠశాలలో అప్పటి ప్రజా ప్రతినిధులు పనులు ప్రారంభించి సంవత్సరం గడిచిన పనులు ఇప్పటివరకు పూర్తి చేయకుండా అధికారులు కాంట్రాక్టర్ పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. హై స్కూల్ కాంప్లెక్స్ ఐదు గదుల నిర్మాణం కోసం 12 లక్షల 30 వేల రూపాయలు గత ప్రభుత్వం మంజూరు మంజూరు చేయగా వంటగది నిర్మాణం కోసం మూడు లక్షల నలభై వేల రూపాయల బడ్జెట్ కేటాయించినప్పటికీ భూమి పూజ చేసి 14 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు పూర్తిస్థాయిలో నిర్మాణం జరగలేదు. పాత గదలను కాంట్రాక్టర్ శిథిలం చేసి నూతన భవనం కోసం నిర్మాణం చేపట్టి ఇప్పటికి పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టకుండా విద్యార్థులకు సరిపడా తరగతిగదులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్ సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపి పూర్తిస్థాయిలో నిర్మాణాలు చేపట్టి విద్యార్థులకు తరగతి గదులను, వంటగదిని వినియోగంలోకి తీసుకురావాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

# తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు

## తెలిపిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : తెలుగు నూతన సంవత్సరాది శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరిశ్ రావు సోమవారం రోజున ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాల మధ్య అన్ని వర్గాల ప్రజలు జరుపుకోవాలన్నారు. ఉగాది పచ్చడిలాగే జీవితం షడ్రుచుల సంగమంగా మారాలని కోరుతూ తెలుగు వారి సంప్రదాయాలకు ప్రతిరూపమైన ఉగాది సందర్భంగా శ్రీ క్రోది నా అంత శోభయమానంగ విరిజిల్లాలని ఆకాంక్షించారు. ఈ సంవత్సరం అన్నిరంగాల్లో పురోభివృద్ధిని సాదించాలని తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురువాలని, రైతులు ఆనందంతో పాడి పంటలతో వర్ధిల్లాలన్నారు. ఈ క్రోది నామ సంవత్సరంలో అన్ని పాలద్రోలి అన్నింటా శుభం జరగాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. ఈ కొత్త సంవత్సర పర్వదినం అందరి కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరుకున్నారు...

# తూప్రాన్‌లో 8రోజు ఈఎస్ఐ హాస్పిటల్కు తాళం

- ప్రభుత్వం తక్షణమే స్పందించి పేద ప్రజలను ఆదుకోవాలి
- వైద్యులు బయటనే కూర్చుని పేషెంట్లకు వైద్యం నిర్వహిస్తున్నారు అత్యవసరమున్న పేషెంట్లను
- హైదరాబాద్ ఆర్ సి పురం హాస్పిటల్ కు పంపిస్తున్నారు



తూప్రాన్:–మేజర్ న్యూస్ : తూప్రాన్ శభాష్ పల్లికి మంజూరై ఉన్న ఈఎస్ఐ డిస్పెన్సరీ కేంద్రాన్ని మున్సిపాలిటీ పరిధిలోని పోతురాజు పల్లి లో ఎస్ఐ ఆసుపత్రి కం డిస్పెన్సరీని తూప్రాన్ పట్టణంలోని ప్రైవేటు అద్దె భవనంలో ఏర్పాటు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నుంచే సుమారు 8 నెలలుగా కార్యాలయ అదే చెల్లించకపోవడంతో ఇంటి యజమాని చాలా మార్లు అద్దె చెల్లించమని నోటీసులు ఇవ్వడం జరిగింది. అద్దె చెల్లింపు తో పాటు ప్రతినెల పెంచాల్సిన అదే శాతాన్ని కూడా చెల్లించమని యజమాని ఒత్తిడీ తేవడంతో, ఆస్పత్రి డాక్టర్లు సిబ్బంది



ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. అయినప్పటికీ ఇండియా యజమాని వినకపోవడంతో సిబ్బంది ప్రతిరోజూ హాజరై అరు వైద్యులు ఆరు బయట దూర ప్రాంతాల నుంచి వచ్చిన పేషెంట్లకు చూసి వాళ్ళ ఇబ్బందులను ఆర్ సి పురం పేషెంట్లను పంపించడం జరుగుతుందని వాళ్ల తెలిపారు, నిబయటనే ఉండి తిరిగి ఇంటికి తిరుగు ప్రయాణం అవుతున్నారు. కావున తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వైద్య సిబ్బందిని డాక్టర్లను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే బకాయిలను చెల్లించాలని వారు వేడుకుంటున్నారు తద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అంతే అని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఉచిత మూడు నెలల ఫౌండేషన్ కోర్స్

## షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి

సంగారెడ్డి మేజా న్యూస్ ప్రతినిధి ; సంగారెడ్డి జిల్లానందు గ్రూప్ –1, 2, 3, – 4 సర్వీస్ లకు మూడు నెలల ఫౌండేషన్ కోర్స్ కు ఉచిత శిక్షణ సమీకృత బాలుర వసతిగృహం సంగారెడ్డి నందు ఇవ్వబడుచున్నది .డిగ్రీ పూర్తి చేసిన ఖిఅ విద్యార్థిని.విద్యార్థులు నేరుగా స్టడీ సెంటర్ వచ్చి అడ్మిషన్ పొందగలరు, అడ్మిషన్ పొందిన విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా హాస్టల్ వసతి కల్పించబడును మరియు ఉచితంగా స్టడీ మెటీరియల్ ఇవ్వబడును అని.షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి తెలిపారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అడ్మిషన్ పొందగలరని మనవి. వివరాలకు ఈ క్రింది ఫోన్ నంబర్స్ ను సంప్రదించగలరు 9440478004, 9393941575

# జిన్నారం, పెద్దమ్మ గూడెంలో బిజెపి ఇంటింటి ప్రచారం



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలంలో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు కొత్త కాపు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో మెదక్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావుకు మద్దతుగా జిన్నారం పెద్దమ్మగూడ గ్రామాలలో సోమవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులను యువకులను వ్యాపారస్తులను కలిసి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి రఘునందన్ రావును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రతాపరెడ్డి రాజిరెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మూరిని కలిసిన చేర్యాల న్యాయవాదులు



చేర్యాల/మేజర్ న్యూస్ : చేర్యాలలో కోర్టు ప్రారంభోత్సవానికి సహకరించాలని చేర్యాల ప్రాంత న్యాయవాదులు జనగామ కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ చేర్యాలలో కోర్టు సహకరించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. చేర్యాల ప్రాంత ప్రజలు అనేక కేసులతో జనగామ హుస్నాబాద్ సంగారెడ్డి ప్రాంతాలకు వెళ్లి కోర్టులకు హాజరు కావాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చేర్యాలలో కోర్టు ప్రారంభంతో చేర్యాల ప్రాంత ప్రజల కోర్టు సమస్యలకు పరిష్కారం కలుగుతుందని వివరించినట్లు తెలిపారు. అంతకుముందు చేర్యాల ప్రాంత న్యాయవాదులు జనగామ కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఆరెళ్ళ వీర మల్లయ్య, కో కన్వీనర్ లు గాజుల రవీందర్, మెరుగు రమేష్, న్యాయవాదులు గూడెపు శ్రీధర్, నీరటి వెంకటేష్, నల్గొండ సంతోష్, మొకు రాజు రెడ్డి, దర్శనం ప్రశాంత్, గుమ్మ వెంకటేష్, పొన్నం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

## : కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లా ప్రజలకు కలెక్టర్ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ క్రోధి నామ సంవత్సరంలో జిల్లా ప్రజలందరికి శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు. తెలుగు నామాది నూతన సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో ఆనందోత్సాహాలు నింపాలని మనసారా కోరుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉగాది పండగను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అభిలషించారు. ప్రస్తుత శ్రీ క్రోధి నామ సంవత్సరంలో జిల్లా మరింత ప్రగతి సాధించాలని, అన్ని వర్గాల ప్రజలు సుఖః సంతోషాలు, ఆనందోత్సాహాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# పండుగలు సంస్కృతి సహజీవన శోభను పెంచుతాయి

## ప్రఖ్యాత చిత్రకారులు రుస్తుం



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఉగాది పండుగ ను పురస్కరించుకుని రుస్తుం ఆర్ట్ గ్యాలరీ సిద్దిపేట లో సోమవారం రోజున ఉగాది శ్రీ క్రోధి నామ సంవత్సర' చిత్రాన్ని అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం, ఉగాది చిత్రాన్ని చిత్రించి లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికి శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిజేస్తూ, పండుగలు సంస్కృతి సహజీవన శోభనుపెంచి సమాజాలను కళావంతం చేస్తాయని అన్నారు. ప్రకృతి పరవశించి బీదవాని గుండెల్లో దిగులు దులుపే క్రోధి నామ సంవత్సరం ఉగాది పర్వదినం' వికారాలను తరుమ షడ్రుచుల పచ్చడి, నవధాన్యాలను ప్రకృతి ద్వారా మనకు కానుకగా తెచ్చే. పంచాంగ శ్రవణంతో భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసుకొనే విదంగా జాగృత పరుస్తుందనీ తెలిపారు. ఆగ మాగమై మూగ బోకు కోకిల గానం లా దూసుకపో ఆశయసాధనే ఉగాది మనకు ప్రపంచ నలువైపులా ఆరోగ్యం శాంతి భద్రతలు ఆనందాలు వెల్లివిరియాలని, కోట్ల గుండెల అమూల్య ఐకమత్య ఖజానా నాతెలంగాణ అస్తిత్వం. తెలంగాణలో అన్ని మతాల ఐకమత్యం, సంస్కృతి సంప్రదాయాలను రక్షిస్తూ ప్రజా సంక్షేమ పథకాల అమలు భారతావనికి కనువిప్పు కలగాలని అన్నారు. క్రోధి నామ సంవత్సర ఉగాది అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు ఐక్యతకు నాంది పలకాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్య చిత్రకారుడు నహీంరుస్తుం, నేచర్ ఆర్టిస్ట్ రూబీనారుస్తుం, రహీం రుస్తుం, మహ్మద్ సాధిక్ ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిరు.

# తూప్రాన్‌లో నేషనల్ వైశ్య ఫెడరేషన్ అధ్వర్యంలో అమావాస్య అన్నదానం

## అన్నదాత గంప అనురాధ – చంద్రశేఖర్



తూప్రాన్, మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణం లోని సుభాస్ చంద్రబోస్ విగ్రహం వద్ద సోమవారం మధ్యాహ్నం అర్యవైశ్య ఫెడరేషన్ అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం తాత నానమ్మ గంప లక్ష్మయ్య - రత్నమ్మ, నాన అమ్మ గంప పెంటయ్య - అన్నపూర్ణ ల జ్ఞాపకార్థం గంప అనురాధ - చంద్రశేఖర్ గుప్త, నాగరాజు గుప్త ల అధ్వర్యంలో అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐవిఎఫ్ రాష్ట్ర



నాయకులు, కౌన్సిలర్ కోడిప్యాక నారాయణ గుప్త మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్న దానం గొప్పదని ఇంకా అమావాస్య నాడు అన్న దానం చేయడం వల్ల పుణ్యం పురుషార్థనీ రెండు లభిస్తాయని తెలిపారు. మానవ సేవే మాధవ సేవ అని తాను సంపాదించిన సొమ్ము నుండి కొంత ఇతరులకు దానం చేయడం వల్ల పుణ్యం మనతో పాటు మన పిల్లలకు మంచి జరుగుతుందని అన్నారు. ఈ అమావాస్య అన్న దానం కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, కౌన్సిలర్ కోడిప్యాక నారాయణ గుప్త, కౌన్సిలర్ లు రవీందర్ రెడ్డి, పల్లెర్ల రవీందర్ గుప్త, కుమ్మరి రఘుపతి, జమాల్ పూర్ నర్సోజీ, కాంగ్రెస్ నాయకులు మామిండ్ల కృష్ణ ముదిరాజు, రాముని గారి చిన్న నాగరాజుగౌడ్, ఎం.డి ఉమర్ భాయ్, సూర్య చంద్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు ఎక్కల్ దేవ్ వెంకటేష్ యాదవ్, ఆర్య వైశ్య సంఘం నాయకులు కోవురి శ్రీనివాస్ గుప్త, కోడిప్యాక నాగరాజుగుప్త, కోడిప్యాక చిన్న నారాయణ గుప్త, కోడిప్యాక లక్ష్మన్ రావుగుప్త, గంప రఘుపతి గుప్త, దొంతి శ్రీనివాస్ గుప్త, మాలె కుమార్ గుప్త, మన్నెం ప్రభాకర్ గుప్త, చంద నారాయణ గుప్త, గట్టు కుమార్ గుప్త, గోపారం రమేష్ గుప్త, కమటాల బద్రి గుప్త, కోడిప్యాక టక్కయ్య గుప్త, గబ్బుల సిద్దిరాములు గుప్త, గంప బిక్షపతి గుప్త, కొండ శ్రీనివాస్ గుప్త తదితరులు పాల్గొన్నారు. సుమారు 5 వందల మంది కి అన్నదానం చేశారు.

# రైతు నేత మల్లికార్జున రెడ్డిని పరమార్శించిన రైతు నాయకులు



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : రెడ్డి జెఏసి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు, రైతు నేత ఐలేని మల్లికార్జున్ రెడ్డిని రైతు సంఘం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యం కారణంగా సిద్దిపేటలో ని మిట్టపల్లి సురభి హాస్పిటల్ లో సైనస్ సర్జరీ జరిగి చికిత్స పొందుతున్నారు. మల్లికార్జున్ రెడ్డి త్వరగా కోలుకోవాలని రైతు సంఘం నాయకులు అకాంక్షించారు. మల్లికార్జున రెడ్డి ఆరోగ్య పరిస్థితులను వైద్యులు దినేష్ నర్సయ్య, చిరంజీవి, గాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ సెక్రటరీ సస్పెన్షన్ : జిల్లా కలెక్టర్



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : కోహీర్ మండలం , గ్రామ పంచాయతీ , పంచాయతీ సెక్రటరీ , లక్ష్మణాచారిని సస్పెన్షన్ చేసినట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశాలు జారీచేశారు డంపింగ్ యార్డ్‌లో సరైన పారిశుధ్యం , వ్యర్థాలను సురక్షితంగా పారవేసేందుకు, గ్రామంలో సురక్షితమైన తాగునీటి సరఫరాలో విఫలమయ్యారు. డంప్‌యార్డులో కాకుండా రోడ్లపైనే చెత్త వేస్తున్నట్లు గుర్తించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తాచెదారం, చెత్తాచెదారం దహనం చేయడం పంచాయతీ కార్యదర్శి విధుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం చూపుతోందని విధుల్లోనిర్లక్ష్యం కారణంగా సస్పెన్షన్ ఆర్డర్లు జారీ చేశారు .

# ఆత్మీయతకు ప్రతీక ఇఫ్తార్

## మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

కాజిపల్లిలో ఇఫ్తార్ విందుకు కాటా శ్రీనివాస్ గౌడ్ తో కలిసి హాజరైన కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:సోదర భావంతో కూడిన ఆత్మీయతకు ఇఫ్తార్ విందు ప్రతీక అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం జిన్నారం మండలం కాజిపల్లి గ్రామానికి చెందిన మాజీ కో-ఆప్షన్ సభ్యుడు వహాబ్, రాహూఫ్ అధ్వర్యంలో జామియా మసీద్‌లో ఏర్పాటుచేసిన విందుకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం చంద్రారెడ్డి మాట్లాడుతూ... మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్తో ఉపవాస దీక్షలు విరమించారు. ఈ సందర్భంగా మైనార్టీ ప్రతినిధులు నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.పీ రవీందర్ గౌడ్ , నాయకులు శ్రీనివాస్ రెడ్డి , వీరారెడ్డి , జానాబాయి , బొల్లారం మున్సిపల్ నాయకులు పి.జైపాల్ రెడ్డి, గడ్డపోతారం మాజీ సర్పంచ్ అశోక్ , పి.లక్ష్మా రెడ్డి , కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి , బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్ రెడ్డి , పాండు , శ్రీను , బషీర్ , ఇమ్రాన్ , సాయి తదితరులు పాల్గొన్నారు.

# లోకసభ ఎన్నికల్లో వెంకట్ రామిరెడ్డి భారీ మెజార్టీయే మా లక్ష్యం

## టీఆర్ఎస్ జగదేవపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు



జగదేవపూర్,మేజర్ న్యూస్ : టీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్ రామిరెడ్డి గెలుపు ఖాయమని లోకసభ ఎన్నికల్లో ఆయన గెలుపే మా లక్ష్యం అని టీఆర్ఎస్ జగదేవపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు అన్నారు.ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని గత టీఆర్ఎస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 10 సంవత్సరాల కాలంలో ఇచ్చిన హామీలను నెరవేర్చారని ఇప్పటి ఇప్పుడు ఆయన చేపట్టిన సంక్షేమ పథకాలు ఏ..వొక్కటి కూడా ప్రజలు మరవలేదని ఏ.. గ్రామానికి వెళ్లిన, ఏ పట్టణానికి వెళ్ళినా ఆయన చేసిన అభివృద్ధి ప్రజలు మరవలేదని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రేవంత్ సర్కార్ అమలు చేయడంలో విఫలమైందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి అధికారం చేపట్టాక వరి పొలాల్లో నీరు లేక పంటలు ఎండుతున్నాయని అన్నారు. వీటన్నింటి దృష్టి పెట్టుకొని టి ఆర్ ఎస్ అభ్యర్థిగా వెంకట్ రామిరెడ్డి ని ఎంపిక చేయడం గొప్ప విషయమని అన్నారు.జరగబోయే లోకసభ ఎన్నికల్లో వెంకట్ రామిరెడ్డి ని ఎంపీగా గెలిపించి తీరుతామని అన్నారు.

# శ్లోక ది స్కూల్ పాఠశాలకు అనుమతి లేదు

## విద్యాశాఖ అధికారి యస్.వెంకటేశ్వర్లు

సంగారెడ్డి మెజార్ న్యూస్ ; జిల్లాలోని అందరూ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు తెలియజేయునది ఏమనగా సంగారెడ్డి పట్టణంలో శ్లోక ది స్కూల్ పాఠశాలకు ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఎటువంటి ప్రభుత్వ గుర్తింపు లేదు కావున తల్లిదండ్రులు ఇట్టి విషయాన్ని గమనించి వారి పిల్లలను ఇట్టి పాఠశాలలో చేర్చకూడదని తెలిపనైనది.జిల్లా విద్యాశాఖ అధికారి యస్.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎండ వేడిమికి దూరంగా ఉండండి

- ఆరోగ్య పరిరక్షణకు జాగ్రత్తలు తీసుకోండి
- మొక్కలు నాటండి - పరిసరాలను పచ్చదనంతో నింపుకోండి
- పర్యావరణ ప్రేమికులు, వృక్షజీవి డా. మార్కండేయులు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవేసవి కాలం రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు భారీగా పెరిగాయని, ప్రజలందరూ తగు జాగ్రత్తలుతీసుకోవాలని నోవా మెడికల్ కాలేజ్ మాతా శిశు విభాగాధిపతి డాక్టర్ మార్కండేయులు విజ్ఞప్తి చేశారు. ఎండ వేళ ఇంటి పట్టునే ఉండాలని, తప్పని పరిస్తితుల్లో బయటకు వెళ్లాల్సి వేస్తే గొడుగు, టోపి వంటివి తీసుకొని వెళ్లాలని సూచిం చారు. చెమట పట్టకపోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణుకూ పుట్టడం, మగత నిద్ర లేదా కలవ రింతలు, పాక్షికంగా అపస్మారక స్థితి కలగడం లాంటివి వడ దెబ్బ లక్షణాలు అని ఆయన తెలిపారు. వేసవిలో నీరు, పళ్ల రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ లాంటి ద్రవ పదార్ధాలు ఎక్కువగా తీసుకోవాలని, లేత వర్ణం తెలికైన కాటన్ దుస్తులు ధరించాలని, రోజు కనీసం 15 గ్లాసుల నీళ్లు తాగాలని, పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వేసవిలో రెండు పూటలా స్నానం చేయాలని, మితంగా బోజనంచేయాలని, డాక్టర్ మార్కండేయులు సూచించారు. మండు వేసవిలో తీవ్ర ఉష్ణోగ్రత సమయంలో ఎక్కువగా తిరగరాదని, సూర్యకిరణాలకు వేడి గాలికి గురి కారాద న్నారు. రోడ్ల మీద చల్లని రంగు పానీయాలు సేవించరాదని సూచించారు. మాంసాహారం తగ్గించాలని, మద్యం సేవించరాదని చెప్పారు. నలుపు దుస్తులు, మందంగా ఉన్న దుస్తులు ధరించరాదని తెలిపారు.

**వడదెబ్బ ప్రథమ చికిత్స ...** వవదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడ గల ప్రదేశానికి చేర్చాలని, చల్లని నీటిలో ముంచిన తగిగుడ్డతో శరీరం సాధారణ ఉష్ణోగ్రత స్థాయికి వచ్చేవరకు తుడవాలని, ఫ్యాను గాలి లేదా చల్లని గాలి తగిలేలా ఉంచాలని డాక్టర్ మార్కండేయులు సూచించాఉ. మజ్జిగ లేదా చిటికెడు ఉప్పు కల్గిన ద్రావణం త్రాగించాలన్నారు. వడదెబ్బ తగిలి అపస్మారక స్తితిలో ఉన్న రోగికి నీరు త్రాగించకూడదని, వీలైనంత త్వరగా దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని ఈ సందర్భంగా డాక్టర్ మార్కండేయులు సూచించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరు బాధ్యతగా స్వీకరించాలని, మొక్కలు నాటి పరిసరాలను పచ్చదనంతో నింపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# కోయ భాషకు అక్షరమాల కనుగొన్న చిలుకూరి అమర వరప్రసాద్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : శతాబ్దాలుగా లిపికి నోచుకోని కోయ భాష చిలుకూరి అమర వర్రపసాద్ నిరంతర శ్రమతో లిపిని కనుగొనడం అభినందనీయమని తెలంగాణ కోయ భాషా సంస్కృతి అభివృఎద్ధి సంస్థ అడక్ కమిటీ సభ్యులు అన్నారు. ఈ మేరకు సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్, దేశోదారక భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రొఫెసర్ రేగ రాజేంద్ర, కుంజె శంకర్రావు, ప్రొఫెసర్ గుమ్మడి అనురాధ మాట్లాడారు.. భాష ఆత్మ అయితే లిపి ఉపాధి అని అన్నారు. పరాన జీవిగా ఉన్న తమ భాష నేడు స్వతంత్రంగా ఎదిగేందుకు అవకాశం లభించిందన్నారు. ద్రవిడ భాషా కుటుంబానికి చెందిన ఈ అజంతా భాష అచ్చుతో అంతమవుతుందన్నారు. తమ బిడ్డలకు మాతృఎ భాషలో జరిగే విద్యాబోధన, వారి సంపూర్ణ వికాసానికి దోహదపడి.. తమ సంస్కృఎతి అంతరించకుండా ఉండేందుకు అవకాశం కలుగుతుందన్నారు. కోయ భాషలో విద్యాబోధన జరపాలని ఒకటి నుంచి ఐదు తరగతుల వరకు పాఠ్య పుస్తకాలను కోయ లిపిలోనే ముద్రించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తమ భాష అభివృఎద్ధికి కోయ లాంగ్వేజ్ అకాడమీ ఏర్పాటు చేయాలని కోరారు. భవిష్యత్తులో తాము కోయ బాషా మహాసభలు ఇతర భాషల మాదిరిగా జరుపుతామని వెల్లడించారు. లిపి సృఎష్టికర్త అమర వర్రపసాద్ మాట్లాడుతూ... 57 అక్షరాలతో కూడిన ఈ కోయలిపి అభివృఎద్ధికి 40 సంవత్సరాలు పట్టిందని అన్నారు. తమ లిపిలోనే కోయ బిడ్డలకు విద్యాబోధన జరిపేందుకు ప్రభుత్వం సహకరించాలని కోరారు. సమ్మక్క సారక్క జాతరలో గిరిజన మంత్రి సీతక్క చేతుల మీదుగా ఈ లిపిని ఆవిష్కరింప చేసామని చెప్పారు. అనంతరం కోయ భాష సంస్కృఎతి అభివృఎద్ధి సంస్థ అడక్ కమిటీని ప్రకటించారు... గౌరవ అధ్యక్షులుగా ప్రొఫెసర్ రేగ రాజేంద్ర ,అధ్యక్షులు రిటైర్డ్ ఇంజనీర్ గొంది వెంకటరమణ, ఉపాధ్యక్షులు ట్రైబల్ డిపార్ట్మెంట్ జిఎం వుంజు శంకర్రావు, ప్రధాన కార్యదర్శి గుమ్మడి అనురాధ, కిషోర్ కార్యదర్శి నాగేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ వెంకటలక్ష్మి ,కోశాధికారి డాక్టర్ పద్మజ, ప్రధాన సలహాదారులుగా మంత్రి సీతక్క ,ఎమ్మెల్యేలు ఆదినారాయణ తెల్ల వెంకటేశ్వర్లు, కొరం కనకయ్యలుగా తెలిపారు.

# ఆప్ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా ఇఫ్తార్ విందు

- లౌకికవాదంతోనే భారత దేశం మనుగడ
- ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిద్ది సుధాకర్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : విభిన్న మతాలు, సంస్కృఎతులు, సాంప్రదాయాలు కలిగిన భారత దేశం మనుగడ లౌకికవాదంతోనే ముడిపడిఉందని ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిద్ది సుధాకర్ పేర్కొన్నారు. రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం మైనారిటీ సోదరులకు ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ కమిటీ , లిబర్టీ ఆప్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో డాక్టర్ దిద్ది సుధాకర్ ముస్లిం సోదరులకు ఖర్జురవు పండ్లు తినిపించి ఉపవశా దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ .... బీజేపీ జాతీయవాదం ముసుగు ధరించి భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికవాదం పై తీవ్రమైన దాడులు చేస్తుందని, లౌకిక, ప్రజాస్వామ్యవాదులు ఏకమై ప్రతిఘటించి దేశాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, సోలొమన్ రాజ్, ఎంఏ. మజీద్, మహిళా విభాగం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హేమ జిల్లోజు, నర్సింగ్ యమున గౌడ్, అధికార ప్రతినిధి జావేద్ షరీఫ్, దివ్యంగ విభాగం కన్వీనర్ దర్శనం రమేష్, యువజన విభాగం అధ్యక్షులు విజయ్ ముల్లంగి, నేతలు కొడంగల్ శ్రీనివాస్, శివాజీ, మౌనిక, ఆఫ్జాల్ తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్యమే తన జీవిత సర్వస్వం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సాహిత్యమే జీవన సర్వస్వంగా తన ప్రయాణం కొనసాగిస్తున్నట్టు ప్రముఖ రచయిత్రి, అనువాదకురాలు స్వాతీ శ్రీపాద తెలిపారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జరిగిన 'నేను– నా రచనలు' కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ... అధ్యాపక వృఎత్తిని కొనసాగిస్తూనే, కథ, నవల, కవితా రచన, అనువాద ప్రక్రియల్లో రచనలు చేసి సాహితీ రంగంలో తనదైన స్థానాన్ని నిలబెట్టుకున్నానని ఆమె తెలిపారు. కొత్తగా సాహిత్య రంగంలో అడుగుపెడుతున్న వారు ఇతరుల రచనలను అధ్యయనం చేయడం ద్వారా రచనా పరిణతిని పెంపొందించుకోవాలని సూచించారు. పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ తెలుగు, ఆంగ్ల భాషల్లో పట్టు కలిగిన స్వాతీ శ్రీపాద మౌలిక రచనలతో పాటుగా పేరెన్నిక గన్న అనువాదాలు అందించారని తెలిపారు. ఆమె ఉద్యోగరీత్యా వివిధ రాష్ట్రాలలో పనిచేయడం వల్ల ఆయా భాషల వారి జీవనశైలి, సమస్యలు తెలుసుకుని చక్కని అనువాదాలు చేశారని అన్నారు. పరిషత్తు ట్రస్టు సభ్యురాలు డాక్టర్ సి వసుంధర విశిష్ట అతిథిగా ప్రసంగిస్తూ.... జానపద విజ్ఞానం వంటి అనువాదానికి లొంగని రచనలు కూడా స్వాతి శ్రీపాద ప్రశంసనీయంగా అనువదించారని అభినందించారు.పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య స్వాగతోపన్యాసం చేశారు. ప్రాచ్య కళాశాల ప్రధానాచార్యుడు డాక్టర్ ఏ.సిల్మా నాయక్ సమావేశ కర్తగా వ్యవహరించారు.

## మారుతి మిత్రమండలి ఆధ్వర్యంలో అన్నదానం



కాప్రా, మేజర్ న్యూస్.. కుషాయిగూడ కు చెందిన శ్రీ మారుతి మిత్ర మండలి సభ్యులు. ప్రతి నెల కుషాయిగూడ పోచమ్మ దేవస్థానం ప్రాంగణంలో నిర్వహించే అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం అమావాస్య ను పురస్కరించుకొని నిర్వహించారు. కార్యక్రమానికి కుషాయిగూడ కు చెందిన వ్యాపారవేత్త ములుగు భాస్కర్ రెడ్డి, శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయ చైర్మన్ సంకూరి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి అతిథులుగా హాజరయ్యారు. పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిర్విరా మంగా ప్రతి అమావాస్య రోజున కడుపునిండా పేదలకు అన్నం పెడుతున్న మారుతీ మిత్ర మండలి కమిటీ సభ్యులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు అశోక్ చారి, ప్రధాన కార్యదర్శి హనుమంతు, కోశాధికారి మచ్చ బాబు గౌడ్, సభ్యులు వేణుగోపాల్ చారి, సింగిరెడ్డి వెంకట్రెడ్డి, కాసుల సురేష్ గౌడ్, వెంకటేష్ చారి, శ్రీకాంత్ గౌడ్, అమరాచారి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఈసీఐఎల్ సాయిబాబా మందిరంలో అమావాస్య అన్నదానం



కాప్రా,మేజర్ న్యూస్.. అన్నం పర్రబహ్మ స్వరూపమని అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అమావాస్య రోజు అన్నదానం చేయడం ఎంతో శ్రేష్టమైనదని వాసవి మిత్రమండలి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు పెద్ది నాగరాజ్ గుప్తా, కోశాధికారి రామిణి తిరుమలేష్ గుప్తా లు అన్నారు. అమావాస్య సందర్భంగా సోమవారం కాప్రా సర్కిల్ ఈసీఐఎల్ చౌరస్తాలోని సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి అమావాస్యకి అన్నదాన కార్యక్రమం తో పాటు మరెన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతినెల పేద వృఎద్ధురాలు మాలే వరమ్మకు అందజేసే రూ: 1,000 పింఛన్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ది శ్రీనివాస్ గుప్తా, అమర కృఎష్ణ గుప్తా, చందా సంతోష్ గుప్తా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### మన ప్రాంత వాసులు కానీ కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులకు

# మన సమస్యలు ఎలా తెలుస్తాయి

### మన ప్రాంతాన్ని మనమే అభివృద్ధి చేసుకుందాం : రాగిడి లక్ష్మారెడ్డి



జీడిమెట్ల మేజర్ న్యూస్ : మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద అధ్యక్షతన సోమవారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో 132 జీడిమెట్ల డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీ అభ్యర్థి రావిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం, వారి భవిష్యత్తు కోసం అనునిత్యం పాటుపడే పార్టీ బిఆర్ఎస్ పార్టీ అయితే ప్రజా సంక్షేమాన్ని పక్కకు పెట్టి కుర్చీ కోసం రాజకీయాలు చేసే పార్టీలు కాంగ్రెస్, బిజెపి లు అని అన్నారు. ఇలాంటి పార్టీలను మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడగొట్టి ప్రజా సంక్షేమం కోసం పనిచేసే బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ వ్యాపారాలు చేసుకుని బిజెపి, కాంగ్రెస్ నాయకులకు ప్రజల సమస్యలు పట్టవని, పార్టీలకతీతంగా గత 25 ఏళ్లుగా సామాజిక కార్యక్రమాల్లో నిమగ్నమై ఉన్న రాగిడి లక్ష్మారెడ్డి లాంటి నాయకుడు ఎంపీగా ఉంటే సంక్షేమంతో పాటు అభివృాఎద్ధి వేగవంతమవుతుందన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు వివరించి రానున్న ఎన్నికల్లో రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించే విధంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవ రెడ్డి, కుంట సిద్ది రాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, గుమ్మడి మధుసూదన్ రాజు, కాలే నగేష్, కాలే గణేష్, జ్ఞానేశ్వర్, విజయ్ హరీశ్, నదిమ్ రాయ్, రాముడు యాదవ్, మల్లేశం, మహిళ నాయకురాలు అరుణ, ఇంద్రారెడ్డి, పద్మ, కల్పనా, శ్రీదేవి రెడ్డి, విల్లారెడ్డి, జార్జ్, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

# నీటి సంరక్షణపై విద్యార్థులకు అవగాహన

### ప్రతి నీటి బొట్టునూ పొదుపు చేద్దాం : సామాజిక కార్యకర్త పర్యావరణ ప్రేమికుడు రవీందర్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : జలమే జీవం..జలం లేకపోతే జీవం లేదు. ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టినప్పుడే భావితరాలకు భవిష్యత్తు ఉంటుందని సామాజిక కార్యకర్త, పర్యావరణ ప్రేమికుడు రవీందర్ పేర్కొన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా సూరారం లోని నార్త్ సిటీ స్కూల్ లో నీటి సంరక్షణ అవగాహనపై విద్యార్థులకు వివరించారు. వేసవికాలంలో నీటి కొరత ఉండకూడదు, హైదరాబాదు మరో బెంగుళూరు కాకూడదు అనే సదుద్దేశంతో నీటి పొదుపుపై అవగాహన కల్పిస్తూ, నీటి సంరక్షణపై విద్యార్థులచే ప్రతిజ్ఞ ప్రమాణం అలాగే వేసవి సెలవుల్లో తన పిల్లలను జలాశయకు గాని, కాలువ గట్టుకు కాని చెరువుల వద్దకు పంపము జాగ్రత్తగా చూసుకుంటామని తల్లిదండ్రులచే ప్రమాణం చేయుంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు తరాలకు నీటి కొరత ఉండకూడదని, నీటిని ఎలా ఉపయోగించాలో తెలుపుతూ బట్టలు ఉతికిన నీరును బాత్ రూమ్ లో, అంట్లు తోమిన నీటిని చెట్లకు వాడాలని సూచించారు. అలాగే వర్షపు నీటిని పొదుపు ఎలా చేయాలనే విధంగా విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. దీనిని విద్యార్థులంతా అవగాహన చేసుకున్న తదుపరి భవిష్యత్తులో నీటిని వృాఎధా చేయమని



ప్రమాణం చేసారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికుడు రవీందర్ ముదిరాజ్, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పార్క్ పనులను నాణ్యతతో చేపట్టాలి

### పర్యవేక్షించిన డిప్యూటీ మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శ్రీనివాస్ నగర్ పార్క్ పనులను నాణ్యత ప్రమాణాలతో చేపడుతూ, త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిప్యూటీ ధనరాజ్ యాదవ్ సమ్మె అధికారులకు సూచించారు. సోమవారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్ శ్రీనివాస్ నగర్ పార్క్ పనులను డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, 20వ డివిజన్ కార్పొరేటర్ బాలాజీ నాయక్, కాంట్రాక్టర్ తో కలిసి పర్యవేక్షించారు. పార్క్ లెవలింగ్ ట్రాక్ డెవలప్మెంట్, శ్రీనివాస్ నగర్ పార్క్ గేట్, చిల్డ్రన్స్ ప్లే ఏరియాలో ప్లాంటేషన్, నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ సూచించారు. చాలా రోజుల నుంచి పెండింగ్ ఉన్న పనులను సకాలంలో పూర్తి చేయాలని లేనిచో కాంట్రాక్టర్ లైసెన్స్ రద్దు చేయబడునని కాంట్రాక్టర్ ను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ శ్రవణ్, స్థానిక కాలనీ వాసులు, సీనియర్ సిటిజన్స్, తదితరులు పాల్గొన్నారు.

# రంజిత్ రెడ్డికి మద్దతుగా

### ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు,

### భారీ మెజారిటీతో గెలిపిస్తామనే నేతల ధీమా



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తుక్కుగూడ సంకల్పమే కాంగ్రెస్ పార్టీకి ఉక్కు సంకల్పంగా మారేలా కనిపిస్తోంది. అగ్రనేతలు ఇచ్చిన సందేశం కాంగ్రెసు కార్యకర్తలకు టానిక్ లా పని చేస్తోంది. ఏకంగా వేలాది మంది హస్తం సైనికులు చేవెళ్ల కాంగ్రెసు అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలువు కోసం కంకణ బద్ధులై పని చేస్తున్నారు. ఇటీవల తుక్కుగూడ సభ ఇచ్చిన ఉత్సాహం, ఊపుతో ఎమ్మెల్యేలు సైతం రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తున్నారు. అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ ఇచ్చిన సందేశాన్ని గల్లీ గల్లికి తీసుకెళుతున్నారు. తాజాగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన రెడ్డి సైతం స్తానికంగా నిర్వహించిన సమావేశంలో ఇదే రకమైన పిలుపునిచ్చారు. కార్యకర్తలు, నాయకులు విభేదాలను పక్కనబెట్టి కలిసి కట్టుగా రంజిత్ రెడ్డి గెలువు కోసం పని చేయాలని పిలుపునివ్వటం విశేషం. ఈ రకంగా బూత్ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి దాకా, గల్లీ నుంచి ఎంపీ పరిధి వరకు తుక్కుగుడ సందేశం వాడవాడలకూ వెళుతోంది. రంజిత్ రెడ్డి గెలువు ఖాయంగా కనబడుతోంది.

### ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం : మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా కృాఎషి చేస్తున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో సమస్యల పరిష్కారంతోపాటు ప్రజా అవసరాలకు అనుగుణంగా మరిన్ని మౌలిక వసతులు కల్పించేందుకు కృాఎషి చేస్తానని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం 4వ డివిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక నివాసులు నాయకులు సురేంద్ర కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారి ప్రాంతంలో నీటి సరఫరా సమస్యను పరిష్కరించగలరని వినతి పత్రం అందజేశారు. మేయర్ వెంటనే ఫోన్లో సంబధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృాఎషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 4వ డివిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక డివిజన్ ఆయా కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడవాలి

### కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి



జీడిమెట్ల మేజర్ న్యూస్ : దేశాన్ని ఒకే తాటిపై నడిపించే రాజ్యాంగాన్ని రచించిన డా.బీఆర్ అంబేద్కర్ను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడవాలని కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం దళిత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు 130 డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతూ, ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయ్ భాస్కర్, గట్టు అశోక్, రవి కృాష్ణ, బిక్షపతి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శత శాతం ఓటింగ్ లక్ష్యం

- రాష్ట్రనీ లో పోలింగ్ లో మొదటి స్థానం లో ఉండాలి
- ప్రజలకు ఓటు పై అవగాహన కల్పించాలి
- తక్కువ పోలింగ్ నమోదైన కేంద్రాలను గుర్తించాలి
- తక్కువ పోలింగ్ నమోదు గల కారణాలను గుర్తించాలి
- కళాజాత ద్వారా గడప గడపకు ఓటర్ పై అవగాహన కల్పించాలి
- ఎన్నికల సంఘం ప్రజలు ఓటు వేయడానికి అన్ని అవకాశాలు కల్పిస్తుంది




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; స్వీప్ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో ఓటరు అవగాహన చైతన్య రథం జండా ఊపి ప్రారంభించిన మెదక్ జిల్లా పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్100 శాతం ఓటింగ్ లక్ష్యం సాధారణ ఎన్నిక లో బాగంగా స్థానిక కలెక్టర్ కార్యాలయం లో ఓటరు చైతన్య రథం ను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మెదక్ పార్లమెంటు రిటర్నింగ్ అధికారి ,జిల్లా కలెక్టర్ మాట్లాడుతూలో పార్లమెంట్ నియోజక వర్గనీ లోని ఓటరు చైతన్య రథం వచ్చి ప్రచారం చేస్తుందని .100 శాతం ఓటింగ్ లక్ష్యం గా ప్రచారం చేస్తుందని తెలిపారు.నేను కచ్చితంగా గా ఓటు వేస్తాను అనే నినాదం తో ప్రజలు అందరూ ఓటింగ్ లో భాగస్వామ్యం కావాలని పిలవునిచ్చారు , ఓటరు చైతన్య రథం జిల్లా లో కూడళ్లు,మార్కెట్స్, బస్ స్టాండ్ లు, జాతర లు ,షాపింగ్ మాల్స్, కాలనీ లో తండ ల లో ప్రచారం చేస్తుందని , తెలంగాణ సంస్కృతిక శాఖ కళా కారులు అట పాట లతో ప్రజలకు చైతన్యం కల్గించాలని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎన్నిక అధికారి మరియు అదనపు కలెక్టర్ లు వెంకటేశ్వర్లు, డిఆర్డిఏ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య డి డబ్ల్యూ ఓ బ్రహ్మాజీ ,జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎలక్షన్ సూపరిడెంట్ హర్దీప్ సింగ్ ,కళా కారులు ,తదితరులు పాల్గొన్నారు.



# 11న బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహిస్తాం

## ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటెరు ప్రతాప్ రెడ్డి



కొండపాక మేజర్ న్యూస్ : ఈనెల 11వ తేదీన బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థిగా వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సోమవారం కుక్కునూరు పల్లి. మండల కేంద్రంలోని కోల అంజనేయులు గార్డెన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పది సంవత్సరాల పాలనలో పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందజేస్తే నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో తుంగలో తొక్కిందన్నారు.రాష్ట్రంలో గెలిచిన నాలుగు నెలల లోని కాంగ్రెస్ నాయకులు ఒంటెద్దు పోకడకుపోతున్నారని విమర్శించారు. మరోవైపు కేంద్రంలో ప్రధాని మోడీ రూ 1,15 లక్షల అప్పు తెచ్చి ప్రజలందరికీ ముప్పు తయారు చేసి పెట్టారని మండిపడ్డారు. కాళేశ్వరంలో చిన్న సమస్యను వార్దు పెట్టుకొని రైతుల పొట్ట కొట్టేందుకు లక్షల ఎకరాల పంటను ఎండబెట్టారన్నారు. ఈనెల 11న కుకునూరుపల్లి మండల కేంద్రంలోని కోల ఆంజనేయులు గార్డెన్ లో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ ఆగడాలపై చర్చించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి పాల్గొంటున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో పిఎస్ఆర్ ట్రస్ట్ అధినేత పొల్కంపల్లి నరేందర్, నాయకులు కందూరి ఐలయ్య, భగవాన్,లక్ష్మణ్ రాజు,ఐలయ్య,పలు గ్రామాల తాజా మాజీ సర్పంచులు, బారాస పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

## మెదక్ జిల్లా ప్రత్యేక త్రాగునీటి అధికారిని, ఆర్కియాలజీ డైరెక్టర్ భారతి హోలీకేరి






మెదక్ న్యూస్ ప్రతినిధి ; స్థానిక కౌడిపల్లి మండలం మహమ్మద్ నగర్, కన్నారం గ్రామాల్లో సోమవారం మెదక్ జిల్లా త్రాగునీటి ప్రత్యేక అధికారిని, ఆర్కియాలజీ డైరెక్టర్ భారతి హోలీ కేరి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజుతో సందర్శించారు.ఈ సందర్భంగా త్రాగునీటి ప్రత్యేక అధికారిని,అర్కియాలజీ డైరెక్టర్ భారతి హోలీ కేరి మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు తాగునీటి కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుందన్నారు. గ్రామాల్లో, మండలాల్లో ,మున్సిపాలిటీల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా అధికారుల చర్యలు చేపట్టాలన్నారు. త్రాగునీటి పంపిణీలో సమస్యలు ఏర్పడితే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వేసవిలో త్రాగునీటి కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తో ప్రజలకు ఇబ్బంది లేకుండా త్రాగునీరు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార యంత్రాంగం, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ప్రభుత్వ అధ్యాపకుడు జి.రవికుమార్ గౌడ్ సస్పెన్స్ : జిల్లా ఎన్నికల అధికారి

సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి ; స్థానిక సదాశివపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకునిగా విధులు నిర్వహిస్తున్న రవికుమార్ గౌడ్ , ఎన్నికల కోడ్ ఉల్లంఘించి బిజెపి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నాడని , పండరి నాయక్ , ఎల్లయ్య ఫిర్యాదు మేరకు ఉన్నదికారులు విచారణ చేయగా అతడి సోషల్ మీడియాలో, వార్తాపత్రికల విచారణ చేయగా నిజమని తేలింది. దీనితో సదరు అధ్యాపకుడి పై తెలంగాణా సివిల్ సర్వీస్ సి సి ఏ రూల్స్ ప్రకారం సస్పెన్షన్ వేటు విధించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉద్యోగులందరూ ఎన్నికల నియమాలకు లోబడి పని చేయాలని ఆదేశించారు.

# విజ్ఞాన సంపద అందించేవి గ్రంథాలయాలు

## -డి.అంజయ్య, మండల విద్యాధికారి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలంలోని నందికంది ప్రాథమిక పాఠశాలకు ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వారు గ్రంథాలయంకు విద్యార్థులకు చదువుకోవడానికి వీలుగా గ్రంథాలను అందజేశారు. విజ్ఞాన సంపద అందించేవి గ్రంథాలయాలని మండల విద్యాధికారి డి.అంజయ్య తెలిపారు. ప్రథమ్ స్వచ్ఛంద సంస్థవారు అందించిన గ్రంథాలను ఉపయోగించి పఠన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆయన వివరించారు. కథల పుస్తకాలు, నాటికలు, వ్యాసాలు,జాతీయ నాయకుల గ్రంథాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, సిఆర్పి రాజేశ్వర్, నందికంది ఉన్నత పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయురాలు కాన్స్టోపాత్ర, ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ సుధాకర్, సంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ గోపాల్, సి.ఐ.ఎం మంజుల మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు

## -ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలి : బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు



మేజర్ న్యూస్ జగదేవపూర్ : తెలుగు నూతన సంవత్సరం సందర్భంగా మండల ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లని వా..రంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లని టి ఆర్ ఎస్ జగదేవపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా వారు తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా వారు మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాలతో పండుగను ప్రజలు జరుపుకోవాలన్నారు. ఈ సంవత్సరం అన్నిరంగాల్లో పురోభివృద్ధిని సాధించాలని తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురువాలని, రైతులు ఆనందంతో పాడి పంటలతో వర్ధిల్లాలన్నారు.తీపి, పులుపు, చేదు, వగరు, ఉప్పు, కారం వంటివి మన జీవితంలో కష్టాలు, సుఖాలు, బాధలు ఇవన్నీ ప్రతీక అని అన్నింటినీ సమపాళ్లలో స్వీకరించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కొత్త సంవత్సర పర్వదినం అందరి కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరుతూ మండల ప్రజలకు తెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.